# మొగమ్మాయిలు.

బులుసు వెంకటేశ్వర్లు, బి. ఏ.

పల్లెటూర్ని గురించి వర్ణించాలంటే బ్రహ్మకైనా తరంకాదు. అక్కడుండే మనుష్యులతివిచిత్రంగా వుంటారు. నాగరికత పట్టణాల్ని విడిచిపెట్టి పల్లెలన్నింటికీ పాకుతోంది లేండీ యిరవైయో శతాబ్దంలో. పట్టణంలో నాగరికత చిత్రవిచిత్రంగా మారిపోయి పల్లెటూళ్లనుచేరుతోంది.

ఇంతకీ మాది మంచి పల్లెటూరవడంచేత యింతగా చెప్పదలచుకొంట. మావూళ్లో వొక పెద్దచెఱువుంది. దానికి రెండు మూడు చోట్ల పాంచాలు కట్టించేసు లోకలుబోర్డువారు. ఇంకో చోట దేవాలయం దగ్గిరకూడా అల్లాగే గచ్చు చేయించినారు మావూరు కరణంగారు చందాలు వసూలుచేసి. ఈరెండు చోట్ల మావూరు ప్రజలు సాయింత్రం ఎక్కువగాను, ఉదయాన్ని మొహం కడుక్కొందుకు వచ్చి చేరుతుంటారు. వీరు ఇచ్చట బాతాఖానీ కొడుతూ అపరిమితానందంపొందుతారు. చెఱువుగట్టుకుచేరే వారుఊళ్లోనున్న బ్రాహ్మణోత్తములు. దేవాలయం దగ్గిరకి మావూరు మునసబుగారు (కాపులెండి) పెద్దపెద్దరైతులూ వాళ్లూవాళ్లూ చేరుతూంటారు. మావూళ్ళో గొప్పగొప్పరాజులు కూడా వున్నారులెండి. ఒక్కొక్కరికి వందా రెండువందలయెకరాలున్నాయి. కాని పొట్టచీల్చి ..ండికాగడా పెట్టి వెతికినా అక్షరం ముక్క కనుపించదు. ఊళ్ళోవాళ్ళు చదువుకుంటున్న వాళ్ళెవరేనా వుంటే వాళ్లదగ్గిరకొచ్చి వింతలడుగుచూ వాళ్లు కోసిన కోతలకు సంతోషంపొంది ఊరంతటికి సాటిస్తారావింతలు.

చెఱువుగట్టునున్న బ్రాహ్మణుల సంభాషణ స్తంభావనల్ని గురించిన్నీ, వేదం నాకంట గట్టిగా తడుముకోకుండా చెప్పేవాడీ ప్రపంచకంలో లేడు అంటూ వాళ్ళని నోరెత్తకుండా చేసెను. వీళ్లని నోరెత్తకుండా చేశేవని ప్రగల్భాలు కొట్టడాన్ని గురించిన్నీ జరుగుతూ వుంటుంది. దేవాలయం దగ్గిఱ చేరినవారు వ్యవసాయాన్ని గురించి, వర్తకాన్ని గురించి మాట్లాడుకుంటూ వుంటారు.

ఇంక రాజులుకూడా యిందులోనూ అందులోనూకూడా చేరుతుంటారు. ఈమీటింగుస్థలాలు సమీపంగానే వుంటాయిలెండి. ఒకనాడు నేను శిస్తులకోసం మావూరెళ్లా. అక్కడవాళ్లందరు ఒక్కసారిగా విజయనగరంనుంచి వీరన్నగారొచ్చేరని నేను కూర్చొన్న చెఱువుపాంచాల దగ్గిర చేరేరు. అంత పుల్లంరాజుగారు "ఏమండోయి, పేపరిసేసాలేంటి? యుద్ధమొత్తాదా? గాంధిగార్నట్ప పోయేరనిన్నానంపి ఏంటోకూం తసెపుమమా?" అంటూ ప్రారంభించేరు కుశలప్రశ్నలైనం తరువాత. దానికి సమాధానం చెప్పకుండానే పెద్దరైతు రామన్న "ఏంటో వెదవగాంధీ యంటూ యేషికేషు, తిగులడి పోయింది దాన్యందర. యుద్ధమొచ్చినా బాగానేవుంటుంది. పెందలాళే సచ్చిపోయినా నయిమే" అన్నాడు. ఆమీద లచ్చన్న శాస్త్రీగారు (రెండు మూడు

గుమ్మిడికాయలు తెచ్చుగున్నాట్టలెండి ఈమధ్య రామన్న కాపువగ్గరనుంచి) "మా స్తంభావనలూఅల్లాగే హాతమారే యీగాంధితో. మా యిధారి ముండావా డెల్లావచ్చేడో యేమిటో" అంటూ మొకలెట్టారు.

"ఏండోయి, మొన్న రాత్రి నే మడబీట్లో పడుకుంటే పెద్దదేవతొచ్చి నామీదెక్కిందండి. మరోడైతే హాడిలి చావవలసిందే. నేకనుక లేచి తొళ్లిక పుచ్చుకొని పొడుచుకున్నా దాన్ని పాడవబోయి. అంటూ సూరపరాజుగారి సాహస కృత్యం వెల్లడించుకుంటున్నారు. ఇంతట్లోకి అప్పలరాజుగారు వచ్చి "ఏండోయి పాపం రామరహరబ్బాయికి (రామరాజుగారి కొచ్చిన పాట్లు) యిరోచనంలో రెండుపాములెళ్లేయిటండి భూతం పట్టిందను కొంటున్నారు. ఎల్లావుంటుందోయేంటో" అంటూ దయచూపేరు.

"ఈయీడిగ్గూడెం బాగా శెడిపోయిందండీ మద్ది" అన్నాడు కాపుసత్యం.

"బేమ్మలికి నీతిజాతీ వుందేంటా? ఆళ్లకుండడానికి ఎకవరోజులల్లా వొచ్చేయి. సూచేవా? మహూభ్యాకూడా ఆడోరు, బేమ్మలేరా! జోళ్ళు తొడుక్కుంటం! ఎవరో కొత్తగా వొచ్చేరు మేటుగ్రి ఏదే ఎఫె. బి య్యే పాసయినాట్ట. ఆరి భార్యంగారు, కళ్లకిజోడూ, కాళ్లకిచెప్పులూరా! అంతాయివరీతం. మాయివ్రిపంచకం" అన్నారుచిన సూరపరాజుగారు.



ఇంతట్లోకి అవూరు కొత్తగావచ్చి కాపురమున్న ఓవర్సీలుగారి అబ్బాయి, అమ్మాయి, కోడలు ముగ్గురూ సైకిళ్ళమీద ఆవైపునుంచి వెళ్తున్నారు. ఇదివరకెప్పుడు ఆడాళ్ళు సైకిలెక్కడం వాళ్లెవరూ చూడలేదు. ఓవర్సీలుగారబ్బాయి అమ్మాయిలు అని వాళ్లకి తెలియదు. "ఓరెవరాని సైకిళ్లమీద" అని కేక వేశారు మునసబుగారు. "ఒకబ్బాయిగారూనండీ, యిద్దరు మొగోరో ఆడోరో తెల్దండి అహూనండి" అన్నాడు సత్యంకాపు. "ఒరేయి సత్తెం, నే మున్న కాకినాడ వెళ్ళినప్పుడు చూశేనా? అరు మొగోరుకాదు. ఆడోళ్ళేరా, మొగమ్మాయిలాలిద్దరూ, అక్కడ సదువుకుంటున్నారు" అన్నాడుసత్యం ఫ్రిండు సూరిగాడు.

"ఒరే, మెట్టిగా! నాయకుడూనువ్వూకలసి పట్టుకుని సైకిలాపు సేయండేహె. మొదవేసాలూ? యీరు యెవరో ఓపాలి బుద్ధిసెపదారి" అన్నాడు మునసబు తక్షణం సైకిళ్ళు పట్టుకుని యెంత పెనగులాడుతున్నా విడవకుండా ము రి నీతీసుకొచ్చేరు మునసబుగారి దగ్గరకు. "ఏవ్వూరు బాబుల్లాలామీాది" అన్నాడు రాజు. "What stupids are these" అన్నారు మొగమ్మాయిగా రబ్బాయిగ రితో "It will be like this with these poor villagers" అని సమాధానం చెప్పి మా సైకిళ్లు తీసుకొచ్చిన వీడి మీాద కేసు పెడతాను వేళాకోళ మనుకున్నాడా Central jail కి వేయిస్తా. పోరుగూరి వాళ మనా? అని డబాయిస్తూ కేకవేశాడు. "ఇం కానూ త్తావేంటిరా?" అన్నారు మునసబుగారు. దాంతో "ఈమొదవేసాలేంటి మీాదాడోరో? మొగోరో?" అన్నాడు రాజు. "ఆడవారమే ఏమిటికీ గందరగోళము" అని గట్టిగా అన్నారు అమ్మాయిగారు. మేము ఓవర్సీలు గారి తాలూకని చెప్పకపోతే వారికి బహుమతులు ముట్టేవే ఓవర్సీలుగా రండం తోటే గుండెనీరై కాళ్ల మీాద పడ్డాడు మునసబు. వంద రూపాయిలు ఓర్సీలుగారికి సమర్పించుకొని బ్రతుకు దేవుడా అని బయట పడ్డాడు.

"మొగమ్మాయిలేరా! ఈరు పట్టణాసంలో ఆడోరూ మొగోరు ఆనాలు తెల్దు కామోను" అనుకుంటూన్నారు ఒకళ్లతో నొకళ్లు:

మొగమ్మాయిల సంగతి తెలుసుకుందుకు వందహూపాయ లొదిలేయి మునసబుకని ఊరంతా చెప్పుకున్నారు. ఆడాళ్లు లాగులు కట్టుకోడం వల్ల యింత పనైందని కొన్నారు కొందరు. ఏమైతేం వాళ్లు మొగమ్మాయిలు.

## "××××××× దాస్ ESQ."

నరిశిపురం వెంకటతిరుపతి పట్‌నాయుక్

"సహజ గ్రామ్యకవి"

అంతటితో వూరుకున్నాడంటూరా, యీసారి రంగభూమిమీాద వాలేడు, ××× దాస్ Esq, తన సమాజంతో నాటక సంఘం స్థాపించాడు "శ్రీ బాలకళానాట్య మండలి"అని మంచిముహూర్తం జూచి వర్జంతో నటులకు కౌమారదసావేశించినా, "బాల" అనిన్నీ కళాసూన్యమైనా, "కళా" అనన్నీ నటనాసామర్థ్యం లేకపోయినా "నాట్య" అనిన్నీ, వూరికొకడుఅవేళకువచ్చినా, "మండలి" అనిన్నీ పేపరు బ్యూటీకి గజమున్నర టైటిల్సు పెట్టడం, యిప్పటి కిరాయినాటక సమాజాలికి మామ్మూలు అయివున్నది. అట్లుగాక మనవాడు తననైపుణ్యాన్ని బట్టి ఆపేరు పెట్టుకున్నాడు.

దాసుగారికి 16 యేండ్లుంటాయి, నెలజీతకు 25 యేండ్లుంటాయి, తక్కిన నటులుమాత్రం దాదాపు రెండుపరిభవలు బాగా యెరిగినవారే, స్త్రీలు "స్త్రీ" పాత్రలు, పురుషులు "పురుష" పాత్రలు ధరిస్తారని యెడ్వర్టైజిమెంటుజేస్తే కుర్చీ టిక్కట్లు యెక్కువచెల్లేటందుకే. మనదాసుగారికి నెలజీతకు యేవరసైతేనేం రంగంమీాదమాత్రం ఒకనిపెండ్లాంన్ని యింకొకడు కౌగలించుకోవచ్చు